ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

విజయనగరం

జిల్లా వార్తలు

శనివారం 16 ఆగస్టు 2025





హాజరైన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

సంక్షేమం.. అభివృద్ధి

- ఆ దిశగా జిల్లాను నడిపిస్తున్నాం
- స్వర్ణాంధ్ర-2025 విజన్ ప్రణాళికలు అమలు
- వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా అడుగులు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్



జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న మంత్రి కొండపల్లి



అలరించిన ప్రదర్శనలు..

విజయనగరం కలెక్టరేట్/దాసన్నపేట/రింగురోడ్డు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు దేశభక్తిని చాటుతూ, గీతాలాపన చేస్తూ నృత్యం చేశారు. జామి కేజీబీవీ ప్రథమ స్థానం, చీపురుపల్లి బాలసదన్ ద్వితీయ స్థానం, వియ్యంపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల తృతీయ స్థానం సాధించాయి. ఆయా పాఠశాలల విద్యార్థులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

- వ్యవసాయశాఖ, సెర్ప్ గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ, సమగ్రశిక్షా అభియాన్, జిల్లా నీటి యాజమాన్యం, వైద్య ఆరోగ్యశాఖ, గృహనిర్మాణం, విజయనగరం నగరపాలక సంస్థ, పరిశ్రమలు, ముఖ్య ప్రణాళికశాఖ, స్త్రీశిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం తదితర శాఖలు శకటాలు ప్రదర్శించాయి. ఇందులో గ్రామీణ నీటి సరఫరా విభాగం శకటం ఉత్తమ శకటంగా ఎంపికైంది. విజయనగరం నగరపాలక సంస్థ, పరిశ్రమల శాఖ శకటాలు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.
- డీఆర్‌డీఏ, పశు సంవర్ధకశాఖ, పౌరసరఫరాలు, విభిన్నప్రతిభావంతులు, వ్యవసాయశాఖ, ప్రకృతి వ్యవసాయం, కాలుష్య నియంత్రణ మండలి, ఏపీఈపీడీసీఎల్, జీసీసీ, వైద్య ఆరోగ్యశాఖ, నైపుణ్యాభివృద్ధి సంస్థ, మెప్మా, పంచాయతీరాజ్, ఐటీడీఏ, సర్వే మత్స్య తదితర శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్‌ని ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్‌ని పరిశీలించిన మంత్రి శ్రీనివాస్ ఆయా లబ్ధిదారులకు ఉపకరణాలు అందజేశారు.



ద్వితీయస్థానం: చీపురుపల్లి బాలసదన్ విద్యార్థుల ప్రదర్శన



తృతీయ స్థానం: వియ్యంపేట అంబేద్కర్ గురుకుల విద్యార్థుల ప్రదర్శన

విజయనగరం/విజయనగరం కలెక్టరేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాను సంక్షేమం.. అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని రాష్ట్ర చిన్న, మధ్య తరహా, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రణాళికల ద్వారా జిల్లాను సంక్షేమం, అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్నామని తెలిపారు. 'వ్యవసాయ అనుబంధ రంగాల్లో సగటున 15 శాతం వృద్ధి రేటుతో 2029 నాటికి జిల్లా ఆదాయం ప్రస్తుతం ఉన్న రూ.35,652 కోట్ల నుంచి రూ.73,560 కోట్లు సాధించాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్రైనర్ అనే నినాదంతో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఇందుకోసం 248.79 ఎకరాల భూమిని కేటాయిస్తాం. పారిశ్రామిక రంగం ద్వారా 17 శాతం వృద్ధి రేటు సాధించేందుకు కృషిచేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే తల్లికి వందనం పథకం ద్వారా 2,19,332 మంది తల్లుల ఖాతాల్లో రూ.329కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 2,27,700 మంది రైతుల ఖాతాల్లో రూ.152 కోట్లు, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 4,36,690 మంది వినియోగదారుల ఖాతాల్లో రూ.65.24 కోట్ల సబ్సిడీ జమ చేశాం. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం. దీనివల్ల10 లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది. పీ-4 కార్యక్రమంలో భాగంగా పేదరిక నిర్మూలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. జిల్లాలో ఇప్పటి వరకు 36,505 బంగారు కుటుంబాలను, 5,507 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారు. జిల్లాలో 45వేల (మిగతా 8వ పేజీలో..)

రాష్ట్ర స్థాయి అవార్డుకు కేజీబీవీ ఎంపిక..



ముఖ్యమంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్

వంగర, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైంది. అమరావతిలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నుంచి ప్రిన్సిపాల్ రోహిణి అవార్డు అందుకున్నారు. విద్యార్థుల మార్కులు, నాణ్యతా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని పురస్కారానికి ఎంపిక చేశారు. వంగర ఈ మేరకు కలెక్టర్ అంబేద్కర్, విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపాల్‌ను అభినందించారు.



మారికలో తొలిసారిగా..

వేపాడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గిరిశిఖర గ్రామం మారికలో తొలిసారి స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. ఈ గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు ఏనాడు కూడా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొన్న దాఖలాలు లేవు. అయితే ఇటీవల బదిలీపై మారిక పాఠశాలకు ఉపాధ్యాయుడిగా వెళ్లిన తాడి రాంబాబు.. దేశానికి స్వాతంత్ర్యం ఎలా వచ్చింది.. దాని ఫలాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఆయన చొరవతో పాఠశాలలో మొదటిసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు, గ్రామస్థులు కలిసి జెండా పండుగలో పాల్గొన్నారు. దీంతో తమకు స్వాతంత్ర్య వచ్చిందని వారు సంబరపడుతున్నారు.



కేంద్ర మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న బృందం సభ్యులు

గంట్యాడ మహిళా సమాఖ్యకు జాతీయ స్థాయి పురస్కారం

గంట్యాడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని పూసభవన్‌లో ఆత్మనిర్భర్ భారత సంఘటన్ అవార్డుల ప్రదానోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. సౌత్ ఇండియా కేటగిరీలో గంట్యాడ మండల సమాఖ్యకు ప్రథమ స్థానం లభించింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కార్యదర్శి శైలేష్ కుమార్ సింగ్‌లు అవార్డును ప్రదానం చేశారు. సమాఖ్య అధ్యక్షురాలు కర్రి అనసూయమ్మ, కార్యదర్శి కంటిపాక సీతమ్మ, ఏపీఎం కె.సులోచన దేవి, శ్రీనివాస్, సెర్ప్ అదనపు సీఈఓ ఆర్.శ్రీరాములనాయుడులు మెమొంటో, ప్రశంసాపత్రంతో పాటు రూ.3 లక్షల చెక్కును అందుకున్నారు.



ప్రథమస్థానం పొందిన ఆర్‌డబ్ల్యూఎస్ శకటం



ప్రథమ స్థానం: జామి కేజీబీవీ విద్యార్థినుల ప్రదర్శన

శ్రావణ శోభ

- అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు

ఎస్.కోటరూరల్/జామి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా జిల్లా వాసులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయాలకు క్యూ కట్టారు. ప్రధానంగా మహిళలు ఇళ్ల వద్ద విశేష పూజలు, వ్రతాలు చేశారు. ఆ తర్వాత దేవాలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని సామూహిక కుంకుమార్చనలు చేశారు. ఎస్.కోటలోని పుణ్య తిరుమల గిరి క్షేత్రంలో పద్మావతి అమ్మవారికి కరెన్సీ నోట్లతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పురుషోత్తమ ఆచార్యులు ఆధ్వర్యంలో భక్తులు పూజలుచేశారు. ఎస్.కోట దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని పసుపుకొమ్ములు, పెన్నులు, పుస్తకాలతో అలంకరించి ప్రత్యేక పూజలుచేశారు. జామి మండలంలోని కుమరాం గ్రామంలోని ఐశ్వర్యలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో భక్తులు సామూహిక కుంకుమ పూజలు చేశారు.



జామి: కుమరాంలో సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



ఎస్.కోటరూరల్: పసుపుకొమ్ములు,పెన్నులు,పుస్తకాల అలంకరణలో దుర్గాదేవి, కరెన్సీ నోట్ల అలంకరణలో పద్మావతి అమ్మవారు

మహిళల అభ్యున్నతే ధ్యేయం

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- స్త్రీశక్తి పథకం ప్రారంభం

విజయనగరం రింగురోడ్డు/గజపతినగరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, వారి కోసమే స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మహిళల ఉచిత బస్సు సర్వీసులను మంత్రి శ్రీనివాస్ ప్రారంభించారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఉచిత టికెట్లను కండక్టర్ వద్ద తీసుకున్నారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేలు బస్సులో ప్రయాణించి మహిళలతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ.. మహిళల చదువు, ఉద్యోగం, స్వయం ఉపాధికి ఈ పథకం ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. జిల్లాకు త్వరలో ఎలక్ట్రికల్ బస్సులు రానున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే అదితి మాట్లాడుతూ, మహిళల సంక్షేమం టీడీపీతోనే మొదలైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే నాగమాధవి మాట్లాడుతూ.. చట్ట సభల్లో మహిళలకు ప్రాధాన్యత పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ.. స్త్రీ శక్తి పథకం ద్వారా జిల్లాలో రోజుకి సుమారు 12 వేల మంది మహిళలకు ప్రయోజనం కలగనుందని తెలిపారు. విజయనగరం, ఎస్.కోట డిపోల పరిధిలో 131 బస్సులను స్త్రీశక్తి పథకానికి కేటాయించినట్లు చెప్పారు. దీనివల్ల నెలకు సుమారు కోటి రూపాయల పైనే ప్రభుత్వంపై అదనపు భారం పడుతుందని అన్నారు. కార్యక్రమంలో తూర్పుకాపు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పాలవలస యశస్వి, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, డీసీఎంఎస్ చైర్మన్ గొంపా కృష్ణ, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, కూటమి నాయకులు పడాల అరుణ, రెడ్డి పావనీ, జిల్లా ప్రజారవాణాధికారి జి.వరలక్ష్మి, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.




ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, లోకం నాగమాధవికి జీరోఫేర్ టికెట్ ఇస్తున్న మంత్రి శ్రీనివాస్



బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలు

ఆనందంగా ఉంది



సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ప్రస్తుతం నేను కళాశాలలో చదువుతున్నాను. బస్సు పాస్ కోసం ఖర్చు అయ్యేది. ఉచిత బస్సు వల్ల నాలాంటి ఎంతో మంది విద్యార్థినులకు మేలు జరుగుతుంది. ఎంతో ఆనందంగా ఉంది.

-కృష్ణవేణి, గజపతినగరం

చార్జీల బాధ తప్పింది..



నిరుపేద, పేద, మధ్యతరగతి వారికి ఉచిత బస్సు ప్రయాణంతో అధిక ప్రయోజనం కలగనుంది. ఎక్కడికి వెళ్లినా ముందుగా బస్సు చార్జీల కోసం ఆలోచించే వాళ్లం. ఇప్పుడు చార్జీల బాధ తప్పింది. ప్రభుత్వానికి, చంద్రబాబుకు మహిళలు అండగా నిలబడతారు. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

-పెదపెంకి కృష్ణమ్మ, గంగచోళ్ల పెంట

ముఖ్యమంత్రి ప్రతి హామీనీ అమలు చేస్తారు 7లో

ఉత్తమ అధికారులకు ప్రశంసలు 8లో

జాతీయ పతాకాలతో జిందాల్ నిర్వాసితుల నిరసన 7లో

చెరువును తలపించిన మెంటాడ రోడ్డు 7లో


గరివిడి: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు


ఎస్.కోట రూరల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి


రాజాం రూరల్: జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్


సంతకవిటి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

మెరిసిన మువ్వన్నెల పతాకం

స్వాతంత్ర్య సంబరాలను జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలలో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యాసంస్థల్లో చిన్నారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

-ఆంధ్రజ్యోతి బృందం


భోగాపురం: పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగమాధవి


కొత్తవలస: కోర్టు వద్ద జెండా ఎగురవేస్తున్న జూనియర్ సివిల్ న్యాయాధికారి విజయ్‌చందర్


డెంకాడ: జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమాండెంట్ మల్లికా గార్గ్


గజపతినగరం: కోర్టు వద్ద జెండాను ఆవిష్కరించిన న్యాయాధికారి విజయ్‌రాజ్‌కుమార్

ముఖ్యమంత్రి ప్రతి హామీనీ అమలు చేస్తారు


ఎస్‌కోట రూరల్: టిక్కెట్లు ఇస్తున్న ఎమ్మెల్యే లలిత కుమారి


రాజాం: ఉచిత బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్


బొబ్బిలి: బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే బేబీనాయన


పార్వతీపురంటౌన్: మహిళలతో బస్సులో ప్రయాణం చేస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ఎస్.కోట రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తారని శాసన సభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. శుక్రవారం సాయంత్రం మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించే 'స్త్రీశక్తి' పథకాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మహిళా ప్రయాణికులతో కలిసి లక్కవరపుకోట వరకు ప్రయాణం చేశారు. వారికి జీరో టిక్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు పాల్గొన్నారు.


పాలకొండ: టికెట్ ఇస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

మహిళల్లో ఆనందం...

రాజాం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్త్రీశక్తి పథకం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో మహిళా లోకం సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మమిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే అన్నారు. దీనికి సంబంధించిన మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గురవాన నారాయణరావు, లక్షుభుక్త ధనలక్ష్మి, దుప్పలపూడి శ్రీను, పిల్లా పత్యంనాయుడు, వంగా వెంకటరావు. శాసపు రాజేష్‌కుమార్, గార గున్నంనాయుడు, శాసపు రమేష్‌కుమార్, కోటగిరి నారాయణరావు, జొన్నాడ రంజిత్, మంతిన ఉషారాణి, కోటి రవీంద్ర, మెంటిడ పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పాలకొండలో...

పాలకొండ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవర్ జగన్నాథ్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు మహిళలతో ర్యాలీగా వచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పాలకొండ ఆర్టీసీ డిపోలో 80 బస్సులు ఉన్నాయన్నారు. వీటిలో 60 బస్సులు మహిళల ఉచిత ప్రయాణానికి వినియోగిస్తున్నట్టు తెలిపారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కోటదుర్గమ్మ ఆలయం వరకు మహిళలతో కలిసి ఉచిత బస్సు టికెట్‌ను పొంది ప్రయాణం చేశారు.

- కురుపాం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శుక్రవారం కురుపాంలో జెండా ఊపి ప్రారంభించారు.
- పార్వతీపురంటౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సమ సమాజ స్థాపనలో భాగస్వామిగా ఉన్న స్త్రీని గౌరవించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని ఆయన ప్రారంభించారు. కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌తో కలిసి పార్వతీపురం నుంచి నర్సిపురం గ్రామం వరకు బస్సులో ప్రయాణికులతో పయనించారు.
- బొబ్బిలి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్త్రీశక్తి పథకాన్ని బొబ్బిలిలో ఎమ్మెల్యే బేబీనాయన శుక్రవారం ప్రారంభించారు. బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబులతో పాటు కూటమి నాయకులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వీరంతా బస్సు ఎక్కి టికెట్ కొనుగోలు చేశారు. మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరక్టర్ రౌతు రామ్మూర్తి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్నారు

ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించారు. చాలా ఆనందంగా ఉంది. దీనివల్ల ఆర్థిక భారం తగ్గుతుంది.

- బి.లావణ్య, పార్వతీపురం

రుణపడి ఉంటాం

మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. స్త్రీశక్తి పథకంతో ఆర్థిక భరోసా ఇచ్చినట్టయ్యింది. ఏదేమైనా ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం హర్షణీయం.

వి.సరస్వతి, కొండాపురం, పాలకొండ మండలం

జాతీయ పతాకాలతో జిందాల్ నిర్వాసితుల నిరసన

ఎస్.కోట రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిందాల్ నిర్వాసితులు శుక్రవారం జాతీయ జెండాలు పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. గిరిజన, హరిజనులమైన తాము న్యాయం కోసం పోరాడుతుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. సంస్థల ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, హక్కులు కోరుతున్నామని చెప్పారు. వీరికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మద్దతు తెలిపారు.



నిరసన తెలుపుతున్న జిందాల్ నిర్వాసితులు

చెరువును తలపించిన మెంటాడ రోడ్డు

గజపతినగరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో శుక్రవారం కురిసిన భారీ వర్షంతో మెంటాడ రోడ్డు చెరువును తలపించింది. సుమారు గంటపాటు కురిసిన వర్షానికి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నీరు చేరింది. మామిడిబంద కాలనీలోని లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరింది. జాతీయ రహదారి నుంచి మెంటాడ రైల్వే గేటు వరకు వర్షపునీరు నిలిచిపోవడంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. స్థానికులూ తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. రైతులు మాత్రం వర్షంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.


మెంటాడ రోడ్డులో నిలిచిన వర్షపు నీరు

ఓం సదనంలో లక్ష కుంకుమార్చన

కొత్తవలస, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా మండలంలోని తుమ్మికాపల్లి గేట్ సమీపంలోనున్న ఓం సదనంలో లక్ష కుంకుమార్చనలు చేశారు. సదనం నిర్వాహకులు అంపోలు ఉమా మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో మహిళలతో కుంకుమ పూజలు చేయించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పసుపుకొమ్ములతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు కిరణ్ కుమార్ శర్మ, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రామలింగపురం గ్రామంలోనున్న శ్రీ ఉమారామలింగేశ్వర ఆలయంలో అర్చకుడు సాయి సత్యనారాయణ మహిళలతో కుంకుమార్చనలు చేయించారు. పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

గీతాశ్రమంలో...

రేగిడి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేవుదళ గీతాశ్రమంలో నాలుగో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు చేశారు. గ్రామప్రతినిధి కెంబూరు సుధాకరరావు, గీతాశ్రమం కన్వీనర్ జి.దామోదర్ పాల్గొన్నారు.


గీతాశ్రమంలో కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

క్రైం న్యూస్

వెల్ఫేర్ కార్యదర్శి ఆత్మహత్య


రాఘవాచారి (ఫైల్)

జియ్యమ్మవలస, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన పార్వతీపురం పట్టణంలోని కొత్తవలసలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. జియ్యమ్మవలస మండల కేంద్రానికి చెందిన కడారి నాగభూషణ, ధనలక్ష్మి దంపతులు బంగారు వస్తువులు తయారు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. వీరికి రాఘవాచారి(32) అనే కుమారుడు, లావణ్య అనే కుమార్తె ఉన్నారు. రాఘవాచారి పార్వతీపురం మున్సిపాలిటీలో వార్డు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈయన తన తోటి ఉద్యోగులతో కలిసి కొత్తవలసలోని ఒక రూములో ఉంటున్నారు. ప్రతి శనివారం తన తల్లిదండ్రుల వద్దకు జియ్యమ్మవలస వచ్చి, తిరిగి సోమవారం డ్యూటీకి వెళ్తూ ఉంటారు. గత శనివారం రాకపోవడంతో తల్లిదండ్రులు రాఘవాచారికి ఫోన్ చేశారు. కానీ ఎటువంటి సమాధానం లేదు. దీంతో తోటి స్నేహితులకు ఫోన్ చేసి, అడిగారు. వారు మొదట ఒంట్లో బాగులేదని చెప్పారు. తర్వాత తాము లేని సమయంలో పురుగు మందు తాగాడని చెప్పారు. దీంతో తల్లిదండ్రులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు వెంటనే తమ కుమారుడిని పార్వతీపురంలో సౌజన్య ఆసుపత్రికి, అక్కడ నుంచి విజయనగరంలో తిరుమల ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. రాఘవాచారి అక్కడ చికిత్స పొందుతూనే శుక్రవారం ఉదయం మృతిచెందారు. దీనిపై పార్వతీపురం పట్టణ ఎస్ఐ గోవిందరావును వివరణ కోరగా.. ప్రస్తుతం విజయనగరంలో పోస్టుమార్టం జరుగుతుందని, తర్వాత వారి కుటుంబ సభ్యులు వచ్చి ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కొమరాడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. మండలంలోని విక్రంపురం గ్రామానికి చెందిన ఉబ్బిశెట్టి చిట్టిబాబు(60) శుక్రవారం తన ఇంట్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో విద్యుత్ మీటర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా.. షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందారు. ఈయన భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా, కుమార్తెకు వివాహం అయ్యింది.

భవనం పైనుంచి పడి తాపీమేస్త్రి మృతి

మెంటాడ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మెంటాడ మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ హైస్కూల్ భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ ఓ తాపీ మేస్త్రీ మృతిచెందాడు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం అడపాక గ్రామానికి చెందిన గురజాపు అప్పారావు (32) అనే తాపీ మేస్త్రి భవనం పై నుంచి జారిపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనను వెంటనే గజపతినగరం ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఆంద్ర ఎస్ఐ సీతారాం తెలిపారు.

బెల్ట్ దుకాణంపై దాడి

భోగాపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రావాడ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దుకాణంపై దాడి చేసి గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వి.రవికుమార్ శుక్రవారం తెలిపారు. ఈదాడిలో 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ చంద్రమోహన్, హెచ్‌సీ ప్రతాప్, రామారావు, మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


నేటి నుంచి శ్రీకృష్ణాష్టమి వేడుకలు

వేపాడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వేపాడలోని శ్రీరుక్మిణీ సమేత గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం నుంచి మూడురోజుల పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఆది వారం మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.


పూజలు అందుకోనున్న శ్రీకృష్ణుడు

ఉత్తమ అధికారులకు ప్రశంసలు

విజయనగరం కలెక్టరేట్/ రింగురోడ్డు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉత్తమ అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రశంసాపత్రాలు అందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి, మండల, గ్రామస్థాయి ఇలా 81 శాఖలకు చెందిన 470 మందికి ప్రశంసాపత్రాలు అందించారు.



జి.నాగేశ్వరరావు, ఏఆర్, ఏఎస్పీ | రామ్మోహనరావు, ఆర్డీవో, బొబ్బిలి | ఆశయ్య, ఏడీ, విభిన్న ప్రతిభావంతుల శాఖ | వీటీ రామారావు, వ్యవసాయశాఖ, జేడీ | వెంకటేశ్వరరావు, డీఎం, మార్క్‌ఫెడ్



అవార్డు అందుకుంటున్న పి.సౌమ్యలత, ఏఎస్పీ



లక్ష్మణరావు, ఎస్ఈ, ఏపీఈపీడీసీఎల్ | హైమావతి, ఏడీ, ఏపీజీఎల్ఐ | రూపావతి, సమన్వయకర్త, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ | రామ్ ప్రకాష్, జిల్లా అగ్నిమాపక అధికారి | రజిత, ఏడీ, డ్రగ్ కంట్రోలర్ | శారదాదేవి, పీడీ డ్వామా | వీవీఆర్ మూర్తి, ఎల్‌డీఎం | రామారావు, ఏపీసీ, సమగ్రశిక్షా అభియాన్ | మాణిక్యంనాయుడు, డీఈవో | శిరీషా, ఏసీ, దేవదాయశాఖ | టీవీ గిరి, జిల్లా కన్వీనర్, ప్రభుత్వ ఐటీఐ | రోజారాణి, జీఎస్‌డబ్ల్యూ ప్రత్యేకఅధికారి



జీవరాణి, డీఎంహెచ్‌వో | పద్మశ్రీ రాణి, డీసీహెచ్ఎస్ | అప్పలనాయుడు, సూపరింటెండెంట్, ప్రభుత్వ ఆసుపత్రి | జి.మురళీమోహన్, పీడీ, హౌసింగ్ | నల్లనయ్య, కమిషనర్, విజయనగరం | ఎల్.రామలక్ష్మి, కమిషనర్, బొబ్బిలి | అప్పలనాయుడు, కమిషనర్, రాజాం | సత్యనారాయణ, సీఈవో, జిల్లా పరిషత్ | టి.బాలాజీ, సీపీవో | కె.కాంతిమతి, ఎస్ఈ ఆర్అండ్‌బీ | ఎస్.కవిత, ఎస్ఈ, ఆర్‌డబ్ల్యూఎస్ | డి.మణికుమార్, డీటీసీ, రవాణాశాఖ

సంక్షేమం.. అభివృద్ధి

(ఐదో పేజీ తరువాయి)



ద్వితీయస్థానంలో నిలిచిన పరిశ్రమల శాఖ శకటం

మంది రైతులతో 42 వేల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయాన్ని సాగుచేయిస్తూ సురక్షితమైన, ఆరోగ్యకరమైన పంటలు ఉత్పత్తి చేస్తున్నాం. 5 వేల హెక్టార్లలో వివిధ ఉద్యానవన పంటలు విస్తరణ లక్ష్యంగా పెట్టుకున్నాం. బొబ్బిలిలో మరో రైతు బజారును ఏర్పాటు చేస్తాం. సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజీ పనులకు 2025-26 బడ్జెట్‌లో రూ.47.80 కోట్లు కేటాయించాం. రానున్న ఐదేళ్లలో ప్రాజెక్టు మిగులు పనులను రూ.98.48 కోట్లతో పూర్తిచేసి, మిగిలిన 23 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుల ద్వారా రానున్న ఐదేళ్లలో 16,311 మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో 5.6 మెగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేశాం. జలజీవన్ మిషన్ ద్వారా రూ.395 కోట్లతో 1,438 పనులకు గాను 1,056 పనులు పూర్తి చేశాం. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద జిల్లాకు 83,330 ఇళ్లు మంజూరైతే 61 శాతం నిర్మాణాలు పూర్తి చేశాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని ద్వారా ఉత్తరాంధ్ర ముఖ చిత్రం మారనుంది. దన్నారు. సుమారు 10 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రూ.4,590 కోట్లతో తొలి దశ పనులు పూర్తి చేశాం. 2026 జూన్ నాటికి పూర్తి చేసి విమాన సేవలు అందుబాటులోకి తేవడానికి కృషిచేస్తున్నాం. పర్యాటక అభివృద్ధిలో భాగంగా జిల్లాలో రూ.39 వేల కోట్లతో నాలుగు పర్యాటక ప్రాజెక్టులకు ప్రతిపాదనలు పంపించాం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో 1.33 కోట్ల పనిదినాలు లక్ష్యం కాగా, 1.05 కోట్లు పనిదినాలు కల్పించాం. అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 కే నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లిలో కూడా అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు చేస్తాం. 6,135 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రూ.365 కోట్లు ఇచ్చాం. వైద్య కళాశాల ద్వారా సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నాం. జిల్లాకు రూ.835 కోట్లతో మంజూరైన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ పనులు వేగంగా జరుగుతున్నాయి. జిల్లాలోని క్రీడాకారులను మరింత ప్రోత్సహిస్తున్నాం. జిల్లాలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు పాత భూ హక్కు పత్రాల స్థానంలో కొత్తవి పంపిణీ చేస్తాం. జిల్లాలో శాంతిభద్రతలకు పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇప్పటి వరకూ గంజాయి అక్రమ రవాణా, వినియోగదారులపై 72 కేసులు నమోదు చేసి రూ 10 లక్షల విలువైన గంజాయిని, వాహనాలను సీజ్ చేశాం. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు.' అని మంత్రి శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ సేతుమాధవన్, డీఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీవో కీర్తి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల ప్రదర్శన

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం విజయనగరం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల సేవలను కొనియాడారు. ఈసందర్భంగా విద్యార్థులు చేపట్టిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

(ఆంధ్రజ్యోతి బృందం)



బొబ్బిలి: కోటలో ఎమ్మెల్యే బేబీనాయన ఆధ్వర్యంలో..



బొబ్బిలి: కోర్టు ఆవరణలో..



బొబ్బిలి/రూరల్: మాజీ సైనికుల బైక్ ర్యాలీ

అధికారులకు రాష్ట్ర స్థాయి అవార్డులు

రామభద్రపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఆరికతోట పశువైద్యాధికారి డి.సురేష్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ (గుంటూరు) ఛైర్మన్ డాక్టర్ శ్రీనివాసరావు చేతులమీదుగా ఈ అవార్డును సురేష్ అందుకున్నారు. పశువుల్లో పిండ బదిలీ ప్రక్రియను సమర్థ వంతంగా నిర్వహించినందుకు సురేష్‌కు ఈ అవార్డు దక్కింది. ● రాజాం రూరల్/రాజాం, ఆగస్టు 15 (ఆంధ్ర జ్యోతి): ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రాజాం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జై.భీం రాష్ట్రస్థాయి పురస్కారానికి ఎంపికయ్యారు. స్వాతం త్ర్య వేడుకలలో భాగంగా మంగళగిరిలో శుక్రవారం నిర్వ హించిన కార్యక్రమంలో ఆ శాఖ డైరెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు.



రామభద్రపురం: అవార్డు అందుకుంటున్న పశు వైద్యాధికారి సురేష్



రాజాం రూరల్: ఉత్తమ అధికారిగా ప్రసంశాపత్రం అందుకుంటున్న సీఐ జైభీం

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరావు

రామభద్రపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతిరావు అన్నారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల పెంపు, డీఎస్సీ నిర్వహణ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేసినట్లు తెలి పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు చొక్కాపు విజయలక్ష్మి, టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా తెంటు జయప్రకాష్ జయంతి

బాడంగి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దివంగత ఎమ్మెల్యే తెంటు జయప్రకాష్ జయంతిని శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు, ఆయన సతీమణి రేష్మా.. జయప్రకాష్ సమాధిపై పూలమాలు వేసి నివాళులు అర్పించారు. తెంటు బంగ్లా వద్ద ఉన్న జయప్రకాష్ విగ్రహానికి బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన, బుడా ఛైర్మన్ లక్ష్మంనాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాడంగి, బొబ్బిలి టౌన్, రూరల్, తెర్లాం టీడీపీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మెగాస్టార్ అభిమానులు

రాజాం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాల్లో భాగంగా శుక్రవారం అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో మునకలవలస ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘ అధ్యక్షుడు వావిలపల్లి చంద్రశేఖర్, మెగా ఫ్యామిలీ సేవకుడు జి .కొండలరావు, వి.శ్రీనివాసరావు, కె.జనార్దన్, మండల విద్యాశాఖ అధికారి ఎంవీ ప్రసాద్‌రావు, ప్రధానోపాధ్యాయులు వి.సత్యనారాయణ, విద్యా కమిటీ అధ్యక్షులు లావేటి లక్ష్మి, వైస్ ఛైర్మన్ పుట్నూరు జ్యోతి తదితరులు పాల్గొన్నారు,

బంగారమ్మతల్లికి పసుపు కుంకుమలు

వేపాడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పెదకృష్ణరాజపురం గ్రామ దేవత బంగారమ్మ తల్లికి స్థానికులు శుక్రవారం పసుపు కుంకుమలు సమర్పించారు. వరి నాట్లు పూర్తయిన తరువాత గ్రామస్థులు అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారికి మొక్కులు చెల్లించారు. గ్రామ సర్పంచ్ ముమ్మలూరి జగ్గుబాబు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న స్వామికి వెండి ఆభరణాలతో అలంకరణ

గజపతినగరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక బజార్ సెంటర్‌లో గల వేంకటేశ్వర ఆలయంలో స్వామిని శుక్రవారం వెండి ఆభరణాలతో అలంకరించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.



వెండి ఆభరణాలతో స్వామివారినిఅలంకరించిన దృశ్యం

వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు

శ్రావణ శుక్రవారం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

(ఆంధ్రజ్యోతి బృందం)



సాలూరు/ రూరల్: పూజలు చేస్తున్న మహిళలు



సాలూరు రూరల్: బంగారు చీరలో వాసవీమాత



పాలకొండ: నక్కలపేటలో మహాలక్ష్మి రూపంలో అమ్మవారు



వీరఘట్టంలో..



మక్కువ రూరల్: శంబరలో..